## క్లుప్తంగా

### బీఆర్‌ఎస్‌ మహిళా విభాగం అధ్యక్షురాలిగా శిరీష

ఎర్రుపాలెం: బీఆర్‌ఎస్‌ మహిళా విభాగం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పెగళ్లపాడుకు చెందిన పులి శిరీష, ఎర్రుపాలెంకు చెందిన తొమండ్రు సరోజిని నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈసందర్భంగా తమ నియామకానికి సహకరించిన నాయకులకు శిరీష, సరోజిని కృతజ్ఞతలు తెలిపారు.

**బీఆర్‌ఎస్‌కు రాజీనామా..**

మండలంలోని బనిగండ్లపాడుకు చెందిన బీఆర్‌ఎస్‌ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు శీలం ఉమామహేశ్వరి శుక్రవారం పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న తనను కాదని, అధ్యక్షురాలిగా మరొకరికి నియమించడంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. భవిష్యత్‌లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట నడవనున్నట్లు ఆమె వెల్లడించారు.

### కుట్టుమిషన్‌ పంపిణీ

చింతకాని: మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన దివ్యాంగ బాలుడు కొదుమూరి కార్తికేయ కుటుంబానికి రిటైర్డ్‌ సివిల్‌ ఇంజనీర్‌ దంపతులు అందజేసిన కుట్టుమిషన్‌ను ఎంపీపీ కోపూరి పూర్ణయ్య చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. కుట్టుమిషను అందజేసిన కవికొండల వెంకట అప్పారావు దంపతులకు కార్తికేయ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పుల్లయ్య, ఐఈఆర్పీ కేఎస్‌ కృష్ణారావు, సీఆర్పీ నిర్మల, కానిస్టేబుల్‌ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌ మహేష్‌, కమిషనర్‌ సుజాత

సత్తుపల్లిటౌన్‌: సత్తుపల్లి మున్సిపాలిటీలోని 5వ వార్డులో నూతన సీసీరోడ్డు నిర్మాణానికి శుక్రవారం మున్సిపల్‌ చైర్మన్‌ కూసంపూడి మహేష్‌, కమిషనర్‌ కె.సుజాతలు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ నరుకుళ్ల మమత, శ్రీనివాసరావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

సత్తుపల్లిటౌన్‌: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌ జెడ్పీ హైస్కూల్‌ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వీర్ల సరోజిని మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌ ఛాంద్‌పాషా, ఎస్‌ఎంసీ చైర్మన్‌ జానీబీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గోపాలమిత్రకు సన్మానం

ముదిగొండ: మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన గోపాలమిత్ర సైదయ్యను పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్‌ కిషోర్‌, ఈఓ కొర్లకుంట నాగేశ్వరరావు మండల పశువైద్యాధికారి అశోక్‌లు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను మెచ్చుకున్న జిల్లా అధికారుల నుంచి పురస్కారాలు రావడంతో సైదయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**వైఎస్సార్‌టీపీ కో–ఆర్డినేటర్లకు..**



గడిపల్లి కవిత, పాషాను సన్మానిస్తున్న జెన్నారెడ్డి నరసింహారెడ్డి

పెనుబల్లి : వైఎస్సార్‌ టీపీ సత్తుపల్లి నియోజకవర్గ నూతన కో–ఆర్డినేటర్‌గా నియమితులైన మాజీ జెడ్పీ చైర్‌పర్సన్‌ గడిపల్లి కవితను ఆ పార్టీ నాయకుడు జెన్నారెడ్డి నరసింహారెడ్డి శుక్రవారం అభినందించి సన్మానించారు. ఆమెతో పాటు కొత్తగూడెం నియోజకవర్గ కో–ఆర్డినేటర్‌గా నియమితులైన పాషాను సన్మానించి, అభినందించారు.

### సీపీఎం కార్యకర్త మృతిపై సంతాపం

చింతకాని: మండలంలోని నాగులవంచకు చెందిన సీపీఎం కార్యకర్త అనగాని దుర్గారావు మృతిపై సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు సామినేని రామారావు సంతాపం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు. నాయకులు మడుపల్లి గోపాలరావు, తోటకూరి వెంకటనర్సయ్య, వత్సవాయి జానికిరాములు, ఆలస్యం రవి, మునుకుంట్ల నాగరత్నం, యరదేశి వినోద తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్‌ ధర పెంపుపై ఆగ్రహం

పెంచిన గ్యాస్‌ ధరలు తక్షణమే తగ్గించాలని బీఆర్‌ఎస్‌ నేతలలతో పాటు సీపీఎం, సీపీఐ కార్యకర్తలు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. అన్ని మండలాల్లోని నేతలు ఖాళీ సిలిండర్లు, కట్టెల పొయ్యిలతో నిరసన తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్‌ ధరలతో పాటు పెట్రోల్‌, డీజిల్‌ ధరలను పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. పెంచిన గ్యాస్‌ ధరను తగ్గించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే మండల నాయకులు ధరలు తగ్గించాలని అధికారులకు వినతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్‌



వైరా: నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే రాములునాయక్‌, పక్కన బీఆర్‌ఎస్‌, సీపీఐ, సీపీఎం నేతలు



మధిరలో నిరసన తెలుపుతున్న జెడ్పీ చైర్మన్‌ లింగాల కమల్‌ రాజు



మధిరలో నిరసన తెలుపుతున్న సీఎల్పీ నేత భట్టి సతీమణి మల్లు నందిని



చింతకాని: కట్టెల పొయ్యి పెట్టి నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



వైరారూరల్‌: లింగన్నపాలెంలో నిరసన తెలుపుతున్న సీపీఎం బాధ్యులు



ముదిగొండ: రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



సత్తుపల్లిటౌన్‌: అంబేద్కర్‌ సెంటర్‌లో..



కొణిజర్ల: ఖాళీ సిలిండర్‌తో ప్రదర్శన నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్‌ శ్రేణులు



ఏన్కూరులో రాస్తారోకో చేస్తున్న వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్‌ చంద్రావతి



సత్తుపల్లిరూరల్‌: కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ ఎంఎల్‌ ప్రజాపంథా నాయకులు



పెనుబల్లి : వియంబంజర్‌లో..



ఎర్రుపాలెంలో..



కారేపల్లి బస్టాండ్‌ సెంటర్‌లో..



కల్లూరులో..



బోనకల్‌లో..

### రోడ్డు ప్రమాదంలో చిన్నారులకు గాయాలు

మధిర: మండలంలోని ఆత్కూరు క్రాస్‌రోడ్డు వద్ద వీధికుక్క రోడ్డుపైకి రావడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఒక వ్యక్తి మోటార్‌ సైకిల్‌పై ఇద్దరు చిన్నారులతో మధిర నుంచి వైరా వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఆత్కూరు రింగ్‌ రోడ్డు వద్ద వీధికుక్క అడ్డు రావడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వారు కింద పడ్డారు. ఈ క్రమంలో ఇద్దరి చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి చికిత్స కోసం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే సండ్ర



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, రైతులు

ఖమ్మంసహకారనగర్‌: కలెక్టర్‌ వీ.పీ.గౌతమ్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం కలిశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి కలెక్టర్‌తో భేటీ అయిన ఆయన పలు సమస్యలను వెల్లడించారు. గ్రీన్‌ఫీల్డ్‌ హైవే నిర్మాణంలో భాగంగా అవసరమైన చోట ఎగ్జిట్‌ పాయింట్లు ఇవ్వాలని కోరారు.

### నేడు తల్లాడలో ఎంపీ పర్యటన

ఖమ్మంమయూరిసెంటర్‌: బీఆర్‌ఎస్‌ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం తల్లాడ మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమే కాక పూర్తయిన పనులను ప్రారంభిస్తారని ఎంపీ క్యాంపు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

## నిధులు ఇవ్వండి.. బిల్లులు చెల్లించండి



మాట్లాడుతున్న ఎంపీపీ పావని, పక్కన అసిస్టెంట్‌ కలెక్టర్‌ రాధిక తదితరులు

వైరారూరల్‌: పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో పాటు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పులు పెరిగి మల్టీ పర్పస్‌ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నామని పలువురు సర్పంచ్‌లు వాపోయారు. వైరాలోని మండల పరిషత్‌ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ వేల్పుల పావని అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ప్రగతి నివేదిక విన్పిస్తుండగా.. సర్పంచ్‌లు జోక్యం చేసుకుని విద్యుత్‌ మోటార్ల మరమ్మతు, వీధి దీపాల కరెంట్‌ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు చేయాల్సి వస్తోందని తెలిపారు. తమ ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే నిధులు విడుదల చేయించాలని సమావేశానికి హాజరైన అసిస్టెంట్‌ కలెక్టర్‌ రాధిక గుప్తాను కోరారు. అలాగే, ప్రజల తీవ్ర ఇక్కట్లు తీర్చేందుకు మిషన్‌ భగీరథ, నీటిపారుదశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈసమావేశంలో తహసీల్దార్‌ నారపోగు అరుణ, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్‌ సభ్యుడు షేక్‌ లాల్‌ మహ్మద్‌, అధికారులు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి నిధులు

మధిర: మండలంలో ఆర్‌అండ్‌బీ రహదారుల నిర్మాణానికి రూ.16.25 కోట్లు మంజూరైయ్యాయని ఆ శాఖ మండల అధికారి రాజేష్‌ తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్‌ సాధారణ సర్వసభ్య సమావేశం మండల పరిషత్‌ అధ్యక్షురాలు ఎం.లలిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. మండలంలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, రహదారుల మరమ్మతులకు ఏమైనా నిధులు మంజూరయ్యాయా అని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. దీనిపై ఆర్‌అండ్‌బీ అధికారి రాజేష్‌ మాట్లాడారు. మండలంలో 8 రహదారులకు రూ.16.25 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, ఇవి టెండర్‌ ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్‌ అభివృద్ధి అధికారి కుడుముల విజయభాస్కర్‌ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### రేవంత్‌రెడ్డిపై దాడి అమానుషం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పగడాల మంజుల

కారేపల్లి: భూపాలపల్లిలో రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్‌ గుండాలు రాళ్లదాడి చేయడం అమానుషమని రాష్ట్ర కాంగ్రెస్‌ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. శుక్రవారం కారేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్‌ భౌతిక దాడులకు పాల్పడుతుందన్నారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్పుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు సురేందర్‌ మనియార్‌, ఎంపీటీసీ పార్వతి, వెంకటేశ్వర్లు, భద్రునాయక్‌, భద్రం, జగన్నాథం, ఛాయాదేవి, వెంకటేశ్వర్లు, శ్రావణ్‌ కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు ప్రారంభం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శకుంతల

కారేపల్లి: మండలంలోని చీమలపాడు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మాలోత్‌ శకుంతల శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్‌, వైద్యాధికారి రంజిత్‌, ఎంపీఓ రాజారావు, సీహెచ్‌ఓ భద్రయ్య, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బనిగండ్లపాడులో ట్రాక్టర్‌ రివర్స్‌ పోటీలు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో శ్రీఅంకమ్మ తల్లి, శ్రీఅక్కమ్మ పేరంటాళ్ల శ్రీరామలింగయ్య స్వామి వార్ల తిరునాళ్లు సందర్భంగా శుక్రవారం స్థానిక కట్లేరులో ట్రాక్టర్‌ రివర్స్‌ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక సర్పంచ్‌ జంగా పుల్లారెడ్డి, సొసైటీ చైర్మన్‌ శీలం అక్కిరెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ(రూ.5016, రూ.3016)ల బహుమతులను సఖినవీడు గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి యూత్‌ కమిటీ సభ్యుడు మల్లారపు శ్రీనివాసరావు, యరమల నర్సిరెడ్డి గెలుచుకోగా, తృతీయ బహుమతి(రూ.2016) రామన్నపాలెం గ్రామానికి చెందిన తల్లపురెడ్డి సాంబశివారెడ్డి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్‌ యన్నం సత్యనారాయణరెడ్డి, ఆలయ అర్చకులు వేమిరెడ్డి వెంకటరెడ్డి, కమిటీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి జనార్దన్‌రెడ్డి తదితరులు తెలిపారు.



బనిగండ్లపాడులో పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్‌ పుల్లారెడ్డి

### అందుబాటులో ఆధునిక వైద్యం



ఆస్పత్రిలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ మంత్రి నాగేశ్వరరావు

సత్తుపల్లి: పట్టణ వాసులకు ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక విద్యానగర్‌రోడ్డులో ఏర్పాటు చేసిన ఆరిజిన్స్‌ సంతాన సాఫల్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆస్పత్రి డైరెక్టర్‌ డాక్టర్‌ కంకట ఝాన్సీరాణి మాట్లాడుతూ టెస్ట్‌ట్యూబ్‌ బేబీ తదితర సేవలను అందుబాటులో ఉంటాయని తెలిపారు. మున్సిపల్‌ చైర్మన్‌ కూసంపూడి మహేష్‌, ఎంపీపీ దొడ్డా హైమావతి, మున్సిపల్‌ కమిషనర్‌ కె.సుజాత, ఏసీపీ రామానుజం, జెడ్పీటీసీ కూసంపూడి రామారావుతో పాటు శంకర్‌రావు, చెరుకు కరుణాకర్‌, ఇమ్మడి ప్రసాద్‌, వసుమతీదేవి, లలితకుమారి, వంగరి పద్మారావు, కంకటి వెంకటేశ్వరరావు, మోరంపూడి పాండు, రాజబాబు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా..



నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ

బోనకల్‌: విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అద్దంకి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశం శుక్రవారం జరిగింది. మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా వజ్రాల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా రావుట్ల రామాచారి, ప్రధాన కార్యదర్శిగా అప్పాచారితో పాటుగా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీచే జిల్లా అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, వెంకటాచారి, కృష్ణమాచారి, సతీష్‌, కోటేశ్వరావు పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి విరాళం

కారేపల్లి: కారేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కాలజ్ఞాని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ మండల బీసీ విభాగం అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం రూ.5వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మోజి రామ్మూర్తి, వేములూరి కోటాచారి, కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రాచారి, అనంతోజు లక్ష్మణాచారి, పాద్దోజు రామాచారి, ఉపేంద్రచారి, వాసు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలపై సమాధానం చెప్పండి



మాట్లాడుతున్న ఏలూరి నాగేశ్వరరావు

మధిర: రాష్ట్రంలో పెరిగిన విద్యుత్‌, మద్యం, ఆర్టీసీ తదితర వాటిల్లో పెరిగిన ధరలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్‌ ఏలూరి నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పెంచిన రేట్ల విషయంపై టీఆర్‌ఎస్‌ సమాధానం చెప్పాలని డిమాండ్‌ చేశారు. ఇప్పటి వరకు నీళ్ల లేవు, నియామకాలు లేవని, నిధులు మాత్రం బీఆర్‌ఎస్‌ నాయకుల జేబుల్లోకి వెళుతున్నాయని విమర్శించారు. వీటన్నింటికీ సమాధానం చెప్పిన తర్వాత పెంచిన గ్యాస్‌ ధరలపై బీఆర్‌ఎస్‌ నాయకులు ధర్నాలు, నిరసనలు చేసుకోవచ్చునని సూచించారు. అప్పుడు మీ నిజాయితీని ప్రజలు నమ్ముతారని, కేంద్రంపై నిందలు వేసే ప్రయత్నాన్ని మానుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్‌, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం కేసీఆర్‌



చింతకాని: గోపయ్యకు చెక్కు అందిస్తున్న షాజహాన్‌

వైరా: సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్‌ పేదలకు అండగా నిలుస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌ అన్నారు. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌, సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించారు. మండల వ్యాప్తంగా 38 మందికి మంజూరైన రూ.38 లక్షలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ చెక్కులు అందజేశారు. 48 మందికి వివిధ అనారోగ్య కారణాల వల్ల చికిత్సకు అవసరమైన సీఎం రిలీఫ్‌ ఫండ్‌ రూ.14 లక్షలకు సంబంధించిన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ సభ్యురాలు నంబూరి కనకదుర్గ, ఏఎంసీ చైర్మన్‌ బీడీకే రత్నం, బీఆర్‌ఎస్‌ నాయకులు రవి, వెంకటేశ్వర్లు, లాల్‌మహ్మద్‌, కృష్ణార్జునరావు, సునీత, మోహన్‌రావు, బుజ్జి, విశ్వేశ్వరరావు, కోటయ్య, సక్కుబాయి, సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

**సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేత..**

చింతకాని: మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన బుడంచర్ల గోపయ్యకు శుక్రవారం కాంగ్రెస్‌ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సయ్యద్‌ షాజహాన్‌ సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు మార్గం తిరుమలరావు, కుక్కల వెంకటేశ్వర్లు, గోపి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణతోనే జీవ సమతుల్యత



మాట్లాడుతున్న అధ్యాపకుడు విజయ్‌కుమార్‌

సత్తుపల్లిటౌన్‌: వన్యప్రాణుల సంరక్షణతోనే జీవుల సమతుల్యత సాధ్యమని జేవీఆర్‌ ప్రభుత్వ కళాశాల సీనియర్‌ వృక్షశాస్త్ర అధ్యాపకుడు కె.విజయ్‌కుమార్‌ అన్నారు. శుక్రవారం జేవీఆర్‌ కళాశాలలో లైఫ్‌సైన్స్‌ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్‌ పానెం రామచంద్రరావు అధ్యక్షతన ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌ మాట్లాడుతూ.. విద్యార్థులు మీ చుట్టూ ఉండే వృక్ష, జంతు సంబంధ జీవజాతులను పరిరక్షించడమే కాకుండా, వాటి మనుగడ వల్లనే మానవ అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిత్వ, క్విజ్‌ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ ప్రిన్సిపాల్‌ జి.వీరన్న, డాక్టర్‌ కె.విజయ్‌కుమార్‌, ఎస్‌ఎస్‌ఎస్‌ అండ్‌ జంతు శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాసరావు, శ్రీధర్‌, శ్రీనివాస్‌, రవికుమార్‌, ప్రభావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి



మధిర: మాట్లాడుతున్న ఎస్సై నరేష్‌

మధిర/ఎర్రుపాలెం: ర్యాగింగ్‌ వల్ల విద్యార్థుల భవిష్యత్‌ నాశనం అవుతుందని మధిర రూరల్‌ ఎస్సై నరేష్‌, ఎర్రుపాలెం ఎస్సై సురేష్‌ తెలిపారు. శుక్రవారం మధిర మండలంలోని సిరిపురం ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో, ఎర్రుపాలెం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల కళాశాల, పాఠశాలలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఏమైనా ఇబ్బందులుంటే ఉపాధ్యాయులకు తెలపాలని, వేధింపులకు గురైతే డయల్‌ 100కి ఫోన్‌ చేయాలని, అంతే తప్ప ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడకూడదని సూచించారు. ర్యాగింగ్‌ భూతాన్ని పారదోలేవిధంగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని అధిగమించేందుకు నిరంతరం కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సూపరింటెండెంట్‌ కె.సరిత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.